
**అధ్యక్షులు డిటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్ చేత**
ప్రథమ అధ్యక్షత్వములో రెండవ సలహాదారుడు



# మన తండ్రి, మన ఉపదేశకుడు

విడిభాగములున్న పెట్టెను తెరచి, దానిని కలిపే సూచనలను బయటకు తీసి, "ఇదసలు అర్థవంతముగా లేదే" అని మీరనుకున్నారా?

కొన్నిసార్లు, మన మంచి ఉద్దేశములు మరియు లోపలి విశ్వాసము లక్ష్యపెట్టకుండా, మనము ఒక భాగమును తీసి, "ఇది దేని కోసం?" లేక "ఇది ఎలా సరిపోతుంది?" అని అడగవచ్చు.

పెట్టెను మనము చూసి, "కలపటానికి—8 సంవత్సరాలకు పైగా వయస్సులు అవసరము," అని చెప్పు హెచ్చరికను గమనించినప్పుడు, మన విసుగు ఎక్కువవుతుంది. ఎందుకనగా మనకింకా పరిష్కారము లేదు, ఇది మన ఆత్మ విశ్వాసమును లేక మన ఆత్మ గౌరవమును హెచ్చించదు.

కొన్నిసార్లు మనకు సువార్తతో అటువంటి అనుభవము కలుగుతుంది. దానిలో కొంత భాగమును మనము చూచినప్పుడు, మనము మన తలలు గొక్కుని అది ఏ విడిభాగము కోసమని ఆశ్చర్యపడవచ్చు. లేక మరొక విడిభాగమును మనము పరిశీలించినప్పుడు, పూర్తిగా గ్రహించుటకు ప్రయత్నించిన తరువాత కూడ, ఆ విడిభాగము ఎందుకు చేర్చబడిందో మనము గుర్తించలేమని మనము గ్రహించవచ్చు.

**మన పరలోక తండ్రి మన ఉపదేశకుడు**

అదృష్టవశాత్తు, మన పరలోక తండ్రి మన జీవితాలను రూపించుటకు మరియు మనల్ని మనం శ్రేష్టముగా కలిపి చేసుకునే అద్భుతమైన సూచనలను మనకిచ్చారు. ఈ సూచనలు మన వయస్సు లేక పరిస్థితి లక్ష్యపెట్టకుండా పని చేస్తాయి. ఆయన మనకు సువార్తను మరియు యేసు క్రీస్తు యొక్క సంఘమును ఇచ్చారు. ఆయన మనకు విమోచన యొక్క ప్రణాళికను, రక్షణ యొక్క ప్రణాళికను, సంతోషము యొక్క ప్రణాళికను కూడ ఇచ్చారు. ఆయన మనల్ని, "మీరిక వెళ్ళండి. శుభము. దానిని గుర్తించుము," అని చెప్పుచు, జీవితపు అస్థిరత్వములు లేక సవాళ్ళతో ఒంటరిగా విడిచిపెట్టలేదు.

మనము ఓపికగా ఉండి, వినయముగల హృదయముతో మరియు తెరవబడిన మనస్సుతో చూచిన యెడల, జీవితములో మన సంతోషము కొరకైన ఆయన సమగ్రమైన సూచనలను సరిగా గ్రహించుటకు మనకు అనేక సాధనాలను మనకిచ్చారు:

- ఆయన మనకు అమూల్యమైన పరిశుద్ధాత్మ వరమును ఇచ్చారు, అది మనము దేవుని వాక్యమును అధ్యయనము చేసినప్పుడు, ఆయన వాక్యముతో మన

ఆలోచనలు మరియు క్రియలను విలీనము చేయుటకు ప్రయత్నించినప్పుడు మన వ్యక్తిగత పరలోక బోధకునిగా ఉండు సాధ్యతను కలిగియున్నాడు.

- విశ్వాసము యొక్క ప్రార్థనలు మరియు నిజమైన ఉద్దేశముగల మనవుల ద్వారా ఆయన 24 గంటలు మనకు అందుబాటులో ఉన్నారు.
- ఆయన మనకు అపొస్తలులు మరియు ప్రవక్తలను ఇచ్చారు, వారు మన కాలములో దేవుని యొక్క వాక్యమును బయల్పరచుటకు మరియు భూమిమీద, పరలోకములో బంధించుటకు లేక ముద్రించుటకు అధికారమును కలిగియున్నారు.
- ఆయన తన సంఘమును బయల్పరిచారు — ఒక విశ్వాసుల యొక్క సంఘము, వారు భయము, వణకు, మరియు అసమానమైన ఆనందముతో, వారి రక్షణార్థము పని చేసినప్పుడు, ఒకరికొకరు సహాయపడుటకు కలిసి పనిచేస్తారు.[1]
- ఆయన మనకు పరిశుద్ధ లేఖనాలను —ఆయన మనకు వ్రాసిన వాక్యమును ఇచ్చారు.
- మన శిష్యత్వము యొక్క మన నడతలో మనకు సహాయపడుటకు ఆయన మనకు లెక్కలేనన్ని ఆధునిక సాధనాలను ఇచ్చారు. ఈ అద్భుతమైన సాధనాలలో అనేకము LDS.org లో కనుగొనబడవచ్చును.

మన పరలోక తండ్రి మనకు ఎందుకంత సహాయాన్ని మనకిచ్చారు? ఎందుకనగా ఆయన మనల్ని ప్రేమిస్తున్నారు. మరియు ఆయన తనకైతానే చెప్పారు, "నరుని యొక్క అమర్త్యత్వము మరియు నిత్య జీవమును బయటకు తెచ్చుట — ఇది నా కార్యము మరియు నా మహిమ."[2]

మరొక మాటలలో, పరలోక తండ్రి మన దేవుడు, మరియు దేవుడు మనకు ఉపదేశిస్తున్నాడు.

మన పరలోక మందున్న తండ్రి తన పిల్లల యొక్క అవసరాలను వేరొకరికంటె బాగా ఎరిగియున్నారు. ఆయన వద్దకు తిరిగి వెళ్ళుటకు మన మార్గమున మనకు సహాయపడుటకు అద్భుతమైన భౌతిక మరియు ఆత్మీయ వనరులను మనకిస్తూ, ప్రతి మలుపులో మనకు సహాయపడుట ఇది ఆయన కార్యము మరియు మహిమ.

## ప్రతీ తండ్రి ఒక ఉపదేశకుడు

ప్రపంచములో కొన్ని భాగాలలో, జూన్ నెలలో తండ్రులు, కుటుంబాలు మరియు సమాజముచేత గౌరవించబడుచున్నారు. మన తల్లిదండ్రులను ఘనపరచుట మరియు గౌరవించుట ఎల్లప్పుడు మేలైనది. తండ్రులు తమ కుటుంబాలకు అనేక మంచి విషయాలను చేస్తారు మరియు అనేక మెచ్చుకొనదగిన లక్షణాలను కలిగియుంటారు. తమ పిల్లల జీవితాలలో తండ్రుల యొక్క అతి ముఖ్యమైన పాత్రలలో రెండు, మంచి మాదిరిగా మరియు ఒక ఉపదేశకునిగా ఉండుట. తండ్రులు తమ పిల్లలకు ఏది మంచిదో లేక తప్పో చెప్పుట కంటె ఎక్కువ చేస్తారు; వారి వైపు ఒక చేతి పుస్తకమును విసిరి మరియు వారికై వారు జీవితమును కనుగొనుటకు వారు ఆశించబడుట కంటె వాళ్ళు అధికమును చేస్తారు.

తండ్రులు తమ ప్రశస్తమైన పిల్లలకు ఉపదేశిస్తారు మరియు నిజాయితీగల జీవితమును జీవించు విధానమును వారి మంచి మాదిరి ద్వారా చూపుతారు. తండ్రులు తమ పిల్లలను ఒంటరిగా విడిచిపెట్టరు కాని వారు తొట్రిల్లినప్పుడు వారు లేచి నిలబడుటకు వారికి సహాయపడుచూ, వారి సహాయార్థము త్వరపడతారు. కొన్నిసార్లు వివేకము సూచించినప్పుడు, నేర్చుకొనుటకు వారికిది మేలైన విధానమని గ్రహిస్తూ తండ్రులు తమ పిల్లలు ప్రయాసపడుటకు అనుమతిస్తారు.

## మనమందరం ఉపదేశకులము

భూలోక తండ్రులు, వారి స్వంత పిల్లలకు దీనిని చేసినప్పుడు, ఉపదేశించు ఆత్మ వయస్సు, ప్రదేశము, లేక పరిస్థితిని లక్ష్యపెట్టకుండా దేవుని యొక్క పిల్లలందరికి మనము ఇవ్వాల్సిన అవసరమున్నది. దేవుని యొక్క పిల్లలు మన సహోదరులు మరియు సహోదరీలు; మనమందరం అదే నిత్య కుటుంబమునకు చెందిన వారమని గుర్తుంచుకొనుము.

ఈ భావములో, సమీపించుటకు మరియు మనకై మనం శ్రేష్టమైన వారిగా అగుటకు ఒకరికొకరం సహాయపడుటకు ఆతృతతో —మనమందరం ఉపదేశకులుగా ఉందాం. మనము దేవుని యొక్క సంతానము కనుక, ఆయన వలె అగు సాధ్యతను మనము కలిగియున్నాము. దేవునిని, మన పొరుగువారిని ప్రేమించుట, దేవుని యొక్క ఆజ్ఞలను పాటించుట, మరియు క్రీస్తు యొక్క మాదిరిని అనుసరించుట మన పరలోక తల్లిదండ్రుల యొక్క సన్నిధికి తిరిగి వెళ్ళుటకు తిన్నని, ఇరుకైన మరియు ఆనందకరమైన మార్గము.

ఆయన మనకు ఉపదేశకుడు అగునట్లు, విశ్వము యొక్క దేవుడు అంత శ్రద్ధ తీసుకొన్న యెడల, బహుశా మనము కూడ మన పొరుగువారిని, రంగు, జాతి, సామాజిక

ఆర్ధిక పరిస్థితులను లక్ష్యపెట్టకుండా వారిని సమీపించగలము. మనము ప్రేరేపించబడిన ఉపదేశకులమై మరియు మన స్వంత పిల్లల్ని మాత్రమే కాదు కాని ప్రపంచమంతటా దేవుని యొక్క పిల్లలందరికి కూడ—ఇతరుల జీవితాలను దీవిద్దాము.

**వివరణలు**

1. అపొస్తలుల కార్యములు 13:52; ఫిలిప్పీయులకు 2:12 చూడుము.
2. మోషే 1:39.

---

**ఈ సందేశమునుండి బోధన**

పరలోక తండ్రి వారికి ఉపదేశించినప్పుడు క్షణమును గూర్చి ఆలోచించమని మీరు బోధించువారిని అడుగుట ద్వారా మీరు ప్రారంభించవచ్చు. తరువాత ఆ క్షణమును మరియు వారి భూలోక తండ్రిచేత ఉపదేశించబడినట్లు వారు భావించినప్పటి క్షణము మధ్య పోలికలను గూర్చి ఆలోచించమని వారిని మీరు అడగవచ్చు. వారు ఏవిధంగా ఉపదేశించబడిన దానిలో పోలికలను వ్రాయుటకు వారిని ఆహ్వానించండి. ఇతరులకు మంచి మాదిరిగా ఉండు ప్రయత్నములో వారు వ్రాయగల విషయమును అనుకరించుటకు ప్రయత్నించమని వారిని మీరు సవాలు చేయగలరు.

## పిల్లలు

# పరలోక తండ్రి యొక్క సహాయము

పరలోక తండ్రి మనల్ని ప్రేమిస్తున్నారు కనుక, మనకు సహాయపడటానికి ఆయన మనకు అనేక సాధనాలు, లేక వరాలను ఇచ్చారు. మీ జీవితాన్ని మరియు ఇతరులను దీవించుటకు ఈ వరములను మీరేలా ఉపయోగించగలరు?

యాజకత్వపు శక్తి
ప్రార్థన
ఇతరుల కొరకు ప్రేమ
అపొస్తలులు మరియు ప్రవక్తలు
లేఖనాలు

© 2016 by Intellectual Reserve, Inc. చే అన్ని హక్కులు కలిగియున్నది. అ.సం.రాలో ముద్రించబడింది. ఆంగ్ల ఆమోదము 6/15. అనువాద ఆమోదము6/15.
Translation of *First Presidency Message, June 2016* యొక్క అనువాదము. Telugu. 12866 421

**విశ్వాసము, కుటుంబము, ఉపశమనము**

# దేవాలయ విధులు మరియు నిబంధనలు

*ప్రార్థనాపూర్వకముగా ఈ అంశాలను చదివి, ఏవి పంచుకోవాలో తెలుసుకొనుటకు వెదకండి. "కుటుంబము:లోకమునకు ఒక ప్రకటన" అర్థము చేసుకొనుట దేవునియందు మీ విశ్వాసాన్ని వృద్ధిచేసి, దర్శించి బోధించుట ద్వారా మీరు కావలికాయు వారిని ఏవిధంగా దీవించును? ఎక్కువ సమాచారము కొరకు, reliefsociety.lds.org దర్శించండి.*

రక్షణ మరియు ఉన్నత స్థితి కొరకు అవసరమైన విధులన్నీ దేవునితో నిబంధనలతో కలిసి ఉంటాయి. "నిబంధనలను చేసి పాటించుట అనగా మన పరలోకమందున్న తండ్రికి మరియు యేసు క్రీస్తుకు మనల్ని మనం బంధించుటను ఎన్నుకొనుట అని అర్థము," ఉపశమన సమాజము ప్రధాన అధ్యక్షురాలు లిండా కె. బర్టన్ చెప్పారు.[1]

పన్నెండు మంది అపొస్తులుల కోరము యొక్క ఎల్డర్ నీల్ ఎల్. ఆండర్సన్ చెప్పారు, "ప్రభువు చెప్పారు, 'విధులందు. . . . దైవత్వము యొక్క శక్తి ప్రత్యక్షపరచబడుతుంది.'

"బాప్తీస్మము పొంది, పరిశుద్ధాత్మను పొంది, మరియు క్రమంగా సంస్కారమును తీసుకొనే ప్రతీ యోగ్యతగల వ్యకి కొరకు దేవునినుండి ప్రత్యేక దీవెనలున్నాయి."[2]

"పురుషులు మరియు స్త్రీలు దేవాలయమునకు వెళ్ళినప్పుడు," "వారిరువురు అదే శక్తితో అధికారమివ్వబడతారు," అని పన్నెండు మంది అపొస్తులుల కోరము యొక్క ఎల్డర్ ఎమ్. రస్సెల్ బాల్లార్డ్ చెప్పారు.

". . . పురుషులందరు మరియు స్త్రీలందరు తమ జీవితాలలో సహాయపడుటకు ఈ శక్తికి ప్రవేశాన్ని కలిగియున్నారు. ప్రభువుతో పరిశుద్ధ నిబంధనలను చేసి మరియు ఆ నిబంధనలను గౌరవించు వారందరు వ్యక్తిగత బయల్పాటును పొందుటకు, దేవదూతల పరిచర్య చేత దీవించబడుటకు, దేవునితో సంభాషించుటకు, సంపూర్ణ సువార్తను పొందుటకు, మరియు చివరకు, మన తండ్రికున్న సమస్తమునకు యేసు క్రీస్తుతో కలిసి వారసులగుటకు అర్హులగుతారు."[3]

### *అదనపు లేఖనాలు*

1 నీఫై 14:14; సిద్ధాంతము మరియు నిబంధనలు 25:13; 97:8; 109:22

### *జీవించుచున్న వృత్తాంతములు*

2007లో, పెరూలో భారీ భూకంపము కలిగిన నాలుగు రోజుల తరువాత, డెబ్బది యొక్క ఎల్డర్ మార్కస్ బి. నాష్ బ్రాంచి అధ్యక్షుడు వెనిసిస్లావొ కాండీ మరియు అతని భార్య పమేలాను కలుసుకున్నారు. "ఆమె చిన్న పిల్లలు ఎలా ఉన్నారని ఎల్డర్ నాష్ సహోదరి కాండీని అడిగారు. దేవుని యొక్క మంచితనము ద్వారా వారందరు క్షేమంగా, బాగున్నారని చిరునవ్వుతో ఆమె జవాబిచ్చింది. కాండీ యొక్క ఇంటిని గూర్చి ఆయన అడిగారు.

"అది పోయింది,' ఆమె జవాబిచ్చింది.

". . .'అయినా, మనము మాట్లాడుచున్నప్పుడు, ఇంకా నీవు నవ్వుతున్నావు,' ఎల్డర్ నాష్ గమనించారు.

"'అవును,' 'నేను ప్రార్థన చేసాను మరియు మనశ్శాంతిగా ఉన్నాను. మాకు అవసరమైనదంతా ఉన్నది. మేము ఒకరినొకరం కలిగియున్నాము, మేము మా పిల్లలను కలిగియున్నాము, మేము దేవాలయములో బంధింపబడ్డాము, మరియు ప్రభువును కలిగియున్నాము. మేము ప్రభువు యొక్క సహాయముతో మరలా కట్టుకొనగలము.'. . .

"కష్టములు గుండా నవ్వుటకు, శ్రమను విజయముగా మార్చుటకు మనకు శక్తినిచ్చే, దేవునితో నిబంధనలను చేయుట, పాటించుట ఏమిటి. . . ?"

"దేవుడే ఆధారము. ఆయనతో మన నిబంధనల ద్వారా ఆ శక్తి మనకు అందుబాటులో ఉండును."[4]

**వివరణలు**

1. Linda K. Burton, "The Power, Joy, and Love of Covenant Keeping," *Liahona,* Nov. 2013, 111.
2. Neil L. Andersen, "Power in the Priesthood," *Liahona,* Nov. 2013, 92.
3. M. Russell Ballard, "Men and Women in the Work of the Lord," *Liahona,* Apr. 2014, 48–49.
4. See D. Todd Christofferson, "The Power of Covenants," *Liahona,* May 2009, 19, 20–21.

**దీనిని పరిగణించండి**

దేవాలయ విధులు మరియు నిబంధనలు మనల్ని ఎలా బలోపేతం చేసి మరియు శక్తివంతులుగా చేస్తాయి?

© 2016 by Intellectual Reserve, Inc. చే అన్ని హక్కులు కలిగియున్నది. అమెరికాలో ముద్రించబడింది. ఆంగ్ల ఆమోదము 6/15. అనువాద ఆమోదము 6/15. Translation of *Visiting Teaching Message, June 2016* యొక్క అనువాదము. Telugu. 12866 421